

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శుక్రవారం | 11 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 7


## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి అన్నారు.స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద గురువారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి

మిగతా 2 లో...



# భూ రీ-సర్వేతో ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డులు

- జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్
- రైతుల సమక్షంలో పారదర్శకంగా హద్దుల నిర్ధారణ అక్కడికక్కడే విస్తీర్ణం వివరాలు
- రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భద్రత కలుగుతుంది
- మధిర నియోజకవర్గం తొండాలగోపవరం గ్రామాం లో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మధిర ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ–సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా భూసమస్యలు పరిష్కారం కావలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు.మధిర నియోజకవర్గం లో గురువారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మధిర మండలం తొండాలగోపవరం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో పంటపొలాలలో గట్ట వెంబటి నడుచుకుంటూ వెళ్లి రైతుల సమక్షంలో నిర్వహిస్తున్న రీ సర్వే ను క్షుణంగా పరిశీలించారు, రైతులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించి సర్వే పై వారి అభిప్రాయాలను తెలుసుకొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో...




## మండలంలో అయా గ్రామ పంచాయతీలలో అడ్డగోలు బిల్లుల బాగోతం

- చేయని పనులకు, చిన్న పనులకు పెద్ద మొత్తంలో బిల్లులు
- ఫ్యామిలీ మెంబర్ పేరుతోనూ అక్రమ బిల్లుల ఆరోపణలు
- అధికారుల తీరు...సర్పంచ్ లకు వరం
- పెట్టిన డబ్బులు రికవరీ పనిలో సర్పంచ్ లు బిజీ

**ముదిగొండ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** ముదిగొండ మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో బిల్లుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. పంచాయతీలకు వచ్చే అభివృద్ధి నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేసిన పనులకు మించి బిల్లులు నమోదు చేయడం, కొన్ని సందర్భాల్లో చేయని పనులకు సైతం బిల్లులు చెల్లిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నచిన్న పనులకు భారీ మొత్తాల్లో బిల్లులు రూపొందిస్తున్నారనే ఆరోపణలు

మిగతా 2 లో...

## పోషణ సేవలను బలోపేతం చేయడంలో కుటుంబాలు, సమాజం చురుకైన భాగస్వామ్యం కావాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పోషణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- మన అంగన్వాడీ – మన బాధ్యత' నినాదంతో నెల రోజుల పాటు పోషణ అవగాహన కార్యక్రమాలు
- సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు జాతీయ పోషణ మాసం
- జాతీయ పోషణ మాసం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




2 లో...

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- రైతులు ధాన్యాన్ని శుభ్రపరిచి, నిర్దేశిత తేమ శాతంతోనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి



- ప్రతి కొనుగోలు కేంద్రంలో పంచాయతీ సిబ్బందిని నియమించాలి
- కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జిలకు పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలి
- గోదాముల స్థలాలను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలి
- వానాకాలం ధాన్యం కొనుగోళ్ల సన్నాహకాలపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** వానాకాలం సీజన్ 2026–27లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్

మిగతా 2 లో...

# భూ రీ-సర్వేతో ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో పలు రెవెన్యూ పరిధిలోని గ్రామాలలో భూ సర్వే కొనసాగుతుందని కలెక్టర్ వివరించారు.ప్రతి మనిషికి అధార్ లాగా అధునిక యాంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం తో చేసున్న భూ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డు ఉంటుందని తెలిపారు. గ్రామంలో గతంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, అన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కుంటున్న వారికి, అలాగే ఉన్న భూ విస్తీర్ణము కొంతమందికి తక్కువగా నమోదు కాగా, మరికొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను సరిచేస్తామని చెప్పారు.గ్రామంలోనీ ప్రతి రైతుకు ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, ఇరువైపులా పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. భూ సర్వే కు నోటీసు ఇచ్చిన రైతులు వారి కుటుంబంలో భూ హక్కదారులు, పట్టా పాస్ బుక్ లో భూమి ఉన్న వారు అందరూ తప్పకుండా సర్వే వచ్చి పూర్తి వివరాలు తెలియజేసి సర్వే కు సహాకరించాలని కలెక్టర్ కోరారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు. రైతులకు సందేహం ఉన్న మరొక్కసారి, రైతులు విశ్వసించే వరకు పారదర్శకంగా భూ రీ సర్వే చేసి వారితో స్వయంగా ఉన్న భూమి విస్తీర్ణముకు సంతకం కూడా తీసుకుంటామని పేర్కొన్నారు.భూ రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని నమ్మకంతో భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.రైతులు తమ పట్టాదారు పాస్ బుక్,రిజిస్ట్రేషన్ పత్రాలు,ఇతర భూ రికార్డులు సర్వే అధికారులకు అందజేయడంతో పాటు, క్షేత్ర స్థాయిలో భూమి వాస్తవ హద్దులను చూపించి సహకరించాలని కలెక్టర్ కోరారు.సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచుతామని, ఏలాండి అభ్యంతరాలకు గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.ఈ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి...)

పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు.చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ ఎలగొండ స్వామి,రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు జక్కుల వెంకటరమణ,తమ్మరపు బ్రహ్మం, మాచర్ల యెలాద్రి, కోడి లింగయ్య, నట్టు వెంకటేశ్వర్లు, కత్తి నెహ్రూ గౌడ్, మునిగ కోటేశ్వరరావు, ఎల్లురి విజయ్ కుమార్, ఎస్ కే సయ్యద్ బాషా, వల్లపు సోమరాజు,అప్పారావు,ఉపేందర్, పడిగల కృష్ణవేణి,రమాదేవి,బాబు రావు,సత్యనారాయణ, హనుమంతు రావు, వెంకన్న, రమణ కుమార్,సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు, రజక సంఘ నాయకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అయా గ్రామ పంచాయతీలలో అడ్డగోలు బిల్లుల బాగోతం

(మొదటి పేజీ తరువాయి...)

స్థానికంగా చర్చకు దారితీశాయి. అదేవిధంగా ఫ్యామిలీ మెంబర్ పేరుతోనూ అనుమానాస్పదంగా బిల్లులు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు ప్రజా అవసరాలకు పూర్తిస్థాయిలో వినియోగం కాకుండా అధికారుల తీరుతో సర్పంచ్ లకు ఒక వరంగా మారింది. ఇదే అవకాశంగా సర్పంచ్ ఎన్నికలలో పెట్టిన డబ్బులు మొత్తం రికవరీ చేసే పనిలో సర్పంచ్ లు బిజి బిజిగా ఉన్నట్లు సమాచారం. దీంతో గ్రామ పంచాయతీ నిధులు పక్కదారి పడుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణపై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల అండదండలతోనే అక్రమ బిల్లుల వ్యవహారం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గత కొంతకాలంగా జరిగిన పనులు,వాటికి సంబంధించిన బిల్లులు,చెల్లింపులపై సమగ్రంగా తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమాలు వెలుగులోకి వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పంచాయతీ నిధులను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులు,ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, గోదాముల నిర్వాహకులతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల సన్నాహకాలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ సీజన్ లో సుమారు 2.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు, గోదాములు, రవాణా తదితర అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అక్టోబర్ 1, 2026 నుంచి జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించాలి:రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు తప్పనిసరిగా శుభ్రపరచుకునేలా రైతు వేదికలు, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ధాన్యంలో నిర్దేశిత తేమ శాతం వచ్చిన తర్వాతే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని రైతులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది, శిక్షణప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పంచాయతీ నుంచి ఒక సిబ్బందిని నియమించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రతి కేంద్రం ఇన్ చార్జికి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, నాణ్యతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణ, తదితర అంశాలపై పూర్తి స్థాయి అవగాహన ఉండేలా అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి మూడు మండలాలకు ఒక శిక్షణా సమావేశం చొప్పున నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి భద్రపరచాలని,కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోపాలకు అవకాశం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల వివరాలను చిత్రాలతో నమోదు చేయాలి.కొత్తగా ప్రవేశ పెట్టిన కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ దరఖాస్తులో ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న మౌళిక సదుపాయాల వివరాలను చిత్రాలతో సహా అక్టోబర్ 10లోపు నమోదు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రమాణాలతో సిద్ధంగా ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు లేని కేంద్రాలకు కమీషన్ చెల్లింపులు ఉండవని స్పష్టం చేశారు.ఏడు సన్న రకాల ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం ఎ-గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,441 చెల్లించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాలైన బీపీటీ-5204,ఆర్ ఎన్ ఆర్-15048, హెచ్ ఎంటీ సోనా, జై శ్రీరామ్ సెగ్మెంట్, కేఎన్ ఎం-1638, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ ఎం-7715 రకాల ఎ-గ్రేడ్ ధాన్యానికి మాత్రమే క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు.ఏడు సన్న రకాల ధాన్యాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ధృవీకరించాలని, ప్రతి రకానికి సంబంధించిన నమూనాలను సిద్ధం చేయాలని సూచించారు. మొత్తం 300 నమూనాలను సిద్ధం చేసి, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏడు రకాల ధాన్యం నమూనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.గోదాముల స్థలాలను ముందుగానే సిద్ధం చేయాలి.కొనుగోలు చేసిన ధాన్యాన్ని అధికారికంగా గుర్తించిన గోదాములకు మాత్రమే తరలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో అవసరమైన గోదాముల స్థలాలను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ఆధారిత పర్యవేక్షణ పరికరాలను ఏర్పాటు చేయాలని ధాన్యం రవాణా కాంట్రాక్టర్లకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, కొనుగోలు నుంచి గోదాములకు తరలింపు వరకు ప్రతి దశను అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో సహాయ పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారులు,మెప్మా, మార్క్ ఫెడ్, తూనికలు కొలతల శాఖ, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ సేవలను బలోపేతం చేయడంలో కుటుంబాలు, సమాజం చురుకైన భాగస్వామ్యం కావాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8, 2026 వరకు నెల రోజుల పాటు జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.గురువారం మహిళా,శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోషణ మాసం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మన అంగన్వాడీ – మన బాధ్యత' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ★ పోషణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలు,మహిళలకు మెరుగైన పోషకాహారం అందించడంతో పాటు పోషణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జాతీయ పోషణ మాసం సందర్భంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పోషణ సేవలను బలోపేతం చేయడంలో కుటుంబాలు,సమాజం చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషణ సేవలు,సమతుల్య ఆహారం,ఆరోగ్యం, పరిశుభ్రత, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.మన అంగన్వాడీ – మన బాధ్యత' నినాదంతో ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని ప్రజలకు చేరువ చేస్తూ, పోషణ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు, మహిళా సంఘాలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం పెంచేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.జాతీయ పోషణ మాసం సందర్భంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పోషణ,ఆరోగ్యం,పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాల వివరాలను సమగ్రంగా నమోదు చేసి విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, సెర్ప్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పోషణ అభియాన్ డీసీ కె. బాబు, డీపీఎ శ్రీనివాస్,ఈవో, హబ్ కో ఆర్డినేటర్ సమీర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఉచిత చిన్నపిల్లల గుండె చికిత్సా శిబిరం

- విజయవంతం - బాధితులకు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో ఉచితంగా గుండె ఆపరేషన్లు
- డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వ వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు,ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రామారావు ,డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్. వేణు మాధవరావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రి లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆర్ బి ఎస్ కె,హైదరాబాద్ అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఉచిత చిన్నపిల్లల గుండె చికిత్సా శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ శిబిరానికి 0నుండి 18 సంవత్సరాల వయస్సు గల మొత్తం 62 మంది పిల్లలు హాజరయ్యారు. వీరిలో ఖమ్మం జిల్లాకు చెందినవారు 61 మంది కాగా, మహబూబాబాద్ జిల్లా నుండి ఒకరు హాజరయ్యారు.నిపుణులైన వైద్య బృందం చిన్నారులను క్షుణ్ణంగా పరీక్షించి వర్గీకరించారు.మేజర్ సర్జరీ అవసరమైన కేసులు: 03 మైనర్ సర్జరీఅవసరమైన కేసులు: 11,రీ–అసెస్మెంట్ కేసులు: 04,మెడికల్ మేనేజ్మెంట్,కేసులు: 05 పీరియాడికల్ రివ్యూ (ప్రతి 6 నెలలకోసారి పరీక్షలు అవసరమైనవారు): 16 సాధారణ స్థితిలో ఉన్న 23ఉచితంగా గుండె ఆపరేషన్లు:ఈ క్యాంపులో గుండె ఆపరేషన్ అవసరమని గుర్తించిన చిన్నారుల తల్లిదండ్రులు తమ వెంట రేషన్ కార్డు, ఆధార్ కార్డు మరియు తాజా ఆదాయ ధృవీకరణ పత్రం తీసుకొని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అపోలో మెడికల్ కాలేజీ ఆసుపత్రిని సంప్రదిస్తే, అక్కడ వారికి పూర్తిగా ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించబడతాయని అధికారులు తెలిపారు.పాల్గొన్న వైద్యులు, సిబ్బంది.ఈ వైద్య శిబిరంలో హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సుజాతా పాటీల్, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ , డాక్టర్ సునీల్ కుమార్ స్వైన్, పీడియాట్రిక్ కార్డియోసిక్ సర్జన్ డాక్టర్ అనుపమ పాటేల్, సీనియర్ సర్జికల్ కార్డియాలజిస్ట్ (సీనియర్ సూరజికల్ కార్డిలోజిస్ట్ ) చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే ఖమ్మం జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, పీడియాట్రిక్స్ హెచ్ఓడీ డాక్టర్ బాబు రత్నాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి లక్ష్మి నారాయణ, ఆర్ బి ఎస్ కే నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, మరియు డాక్టర్లు ప్రకాష్, రవి,ప్రవీణ్ కుమార్,సతీష్, అరుణ,శిరీష,ఉదయలక్ష్మి,సుచిత్ర,అమూల్య, మాధవి,రవీంద్రనాథ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోడు సాగు చేసుకుంటున్న గిరిజనేతరులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి

- కరెంట్, బోర్లకు అనుమతులు కల్పించాలి
- సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** మండలంలోని గణేశ్వరం, చింతగుర్తి, దొనబండ, మల్లేపల్లి, పంగిడి, ఈర్లపూడి తదితర గ్రామాల్లో పోడు సాగు చేసుకుంటున్న పేద గిరిజనేతర రైతులకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పోడు సాగుదారుల గ్రీవెన్స్ డే కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఏపీడీ డేవిడ్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ, హక్కు పత్రాలు లేకపోవడం వల్ల పంట రుణాలు, విద్యుత్ సౌకర్యం, వ్యవసాయ బోర్లు, పంటను మార్కెట్‌లో విక్రయించడం వంటి అంశాల్లో పేద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే హక్కు పత్రాలు పొందిన రైతులకు వ్యవసాయానికి అవసరమైన కరెంట్ సౌకర్యం కల్పించాలని, బోర్లు వేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వెంటనే అర్హులైన పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు అందించి, వ్యవసాయానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వల్లూరి శ్రీనివాసరావు, గూగులోత్ కుమార్, కూచిపూడి నరేష్, కే. నవీన్ కుమార్, నాయకులు కృష్ణయ్య, మల్లయ్య, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## తృణధాన్యాలు రోజువారి ఆహారంలో భాగస్వామ్యం చేసుకోవాలి

- అంగన్వాడి సూపర్వైజర్ సరిత



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బనిగండ్లపాడు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ సరిత స్థానిక సర్పంచ్ బలుసుపాటి జయ రాజు ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని . ఏ కాలాల్లో దొరికే పండ్లు కూరగాయలు ఆ కాలాల్లో తినాలని తల్లి తల్లిదండ్రులు.మునగాకుతో కారప్పొడి , చపాతి, పకోడీ మరియు పాలు పండ్లు మరియు అన్ని రకాల ఆకు కూరలు మరియు అన్ని రకాల పండ్లు మరియు అన్ని రకాల తృణధాన్యాలు రోజువారి ఆహారంలో భాగస్వామ్యం చేసుకోవాలని ఆమె సూచించారు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ఆహారము మరియు బాలామృతం గురించి తల్లులకు గ్రామంలోని పెద్దలకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయినీలు మేరీ జ్యోతి మహాలక్ష్మి మేరీకాంతమ్మ ఉమామహేశ్వరి అంగన్వాడి ఆయాలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డీజే, గణేష్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు

**ముదిగొండ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి ):**ముదిగొండ పోలీస్ ఇన్స్పెక్టర్ డీజే ఓనర్స్, గణేష్ మండపాల నిర్వాహకుల తో వినాయకచవితి సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు కు ముందస్తుగా ఆన్లైన్ పోర్టల్ ద్వారా అనుమతి పొందాలని, మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలని, డీజే ల ఏర్పాటు చేయడం పూర్తిగా నిషిద్ధం అని తెలియజేశారు. విగ్రహ ప్రతిష్ట నుంచి, నిమజ్జనం వరకు పోలీస్ లకు సహకరించాలని వివరించడం జరిగింది.



## పోషక ఆహారం ఆరోగ్యాదాయకం

- సూపర్వైజర్ టీ. గీతాబాయి.



**కారేపల్లి, సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని కొత్తూరు తండా అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ టీ. గీతా బాయ్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు సరైన పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలి. గర్భిణి గా ఉన్నప్పుడు మంచి ఆకుకూరలు,పోషకాహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని, ఐరన్ ఉన్న ఆకుకూరలు ఎక్కువగా తినాలని వివరించారు. గర్భిణీగా ఉన్నప్పుడు మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన బిడ్డ పుడుతుంది, బాలింతలు, ఆకుకూరలు, కూరగాయలు, మంచి పోషకాహారాలు తినటం వల్ల పిల్లలకి తల్లిపాల ద్వారా అన్ని పోషకలు అందుతాయని తెలిపారు. సర్పంచ్ బానోతు పద్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పోషకాహారం ప్రతిరోజు అంగన్వాడి కేంద్రం లోనే తినాలని గర్భిణీలు, బాలింతలు మంచి పోషకాహారాలు తీసుకోవాలని, అదేవిధంగా గర్భిణీలు ప్రతినెల ప్రభుత్వం హాస్పటల్లో ఆరోగ్య తనిఖీలు వేయించుకోవాలి , ఐరన్ మాత్రలు కూడా వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ డి. మౌనిక, యం. అన్నపూర్ణ, ఎస్. దయ, జె. సక్కుబాయి, తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిరుమర్రిలో పోషణ మాసం కార్యక్రమం



**ముదిగొండ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామపంచాయతీ పరిధి అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు సందర్భంగా పోషణ మాసం కార్యక్రమం సెప్టెంబర్ 9 తారీకు నుండి అక్టోబర్ 9వ తారీఖు వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పోషకాహార లోపం వల్ల పిల్లలు బరువు తగ్గుదల, పిల్లలు తీసుకునే ఆహార అలవాట్ల పద్ధతి వివరించడం జరిగింది. అదేవిధంగా పిల్లలు బరువు పెరగడానికి తీసుకోవాల్సిన పోషక ఆహార పదార్థాలు గురించి వివరించడం జరిగింది. పోషకాహార లోపం వల్ల పిల్లలు వ్యాధుల బారిన పడకుండా తల్లులు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా తాళ్లూరు పృధ్వి కుమారుడు పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు డ్రాయింగ్ కిట్, పప్పు కుక్కర్ బహుమతిగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామినేని రాంబాబు, అంగన్వాడీ టీచర్స్ ఇనుప ఎలిశమ్మ, సంపటి సుజాత, ఆశ వర్కర్ ఇనుప కళ్యాణి,అంగన్వాడి ఆయా ఇనుప లక్ష్మి, తల్లులు, పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత రైతు కూలీ సంఘం మహా సభలను విజయవంతం చేయండి

- ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్.

**కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి:** అఖిల భారత రైతు కూలీ సంఘం మహా సభలను విజయవంతం చేయాలని వై. ప్రకాష్ అన్నారు.ఈనెల 28 వ తారీకున ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభ 29 30 తేదీలలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభల వాల్ పోస్టర్లను సింగరేణి మండలం మాదారం గ్రామంలో గురువారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రా ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల మూలంగా నేడు దేశంలో రైతాంగం పరిస్థితి తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఎన్నికలకు ముందు వరకు రైతుల యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేసి రైతును రాజు చేస్తామన్న ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలు తుంగలో తొక్కి వేసినారని కేంద్రం తీసుకువచ్చిన రైతు కార్మిక వ్యతిరేకమూడు నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడులను విద్యుత్ బిల్లునుఎత్తివేయాలని లక్షలాదిమందితో ఢిల్లీ సరిహద్దులలో 750 మంది అమరులైన ఫలితంగా మోడీ ప్రభుత్వం దిగివచ్చి వాటిని రద్దు చేస్తానని రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు ఎంఎస్ పి గిట్టుబాటు ధర స్వామినాథన్ సిఫారస్ లను కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తానని ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చి వాటిని అమలు చేయకుండా రైతాంగానికి తీవ్ర ద్రోహం చేసినారని వీటన్నిటికీ వ్యతిరేకంగా రైతు కూలీలను ఐక్యం చేసి రైతాంగ పోరాటాలను ముందుకు తీసుకుపోయే విధంగా ఈ మహాసభలలో భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొనుటకు మహాసభలను నిర్వహిస్తున్నారు. ఆ మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు, రైతులు, కూలీలు, కార్మికులు, విద్యార్థి, మేధావులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కావేటి నాగేశ్వరరావు, గడ్డం వెంకన్న, నరేష్, నరసింహారావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయం డాక్టర్ మట్టా



**సత్తుపల్లి సెప్టెంబర్10(ప్రజా జ్యోతి)** వీరనారి,అభ్యుదయ పోరాటాల మహారాణి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్ లో గల చాకలి ఐలమ్మ, వేంసూర్ రోడ్ లో గల దోబీ ఘాట్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం ,వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం ,తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయమని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె చూపించిన తెగువ,తెలంగాణ ధీరత్వానికి నిదర్శనమని, బహుజన పోరాట పటీకకు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, దామెర రమేష్,షరీఫ్, బొంతు వేణు, నారాయణ వరపు శ్రీనివాస్, వివిధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అండర్ 14 బాలుర వాలీబాల్ విజేత ఏస్ వి అకాడమీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని భీమవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన మండల స్థాయి జరిగిన అండర్ 14వాలీబాల్ లో ఎస్ వి అకాడమీ ఎర్రుపాలెం విద్యార్థులు మొదటి బహుమతి గెలుపొంది మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మురళి చేతుల మీదుగా బహుమతి స్వీకరించారు గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎస్ వి అకాడమీ చైర్మన్ మిరియాల శ్యాంప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శరీర దారుణ్యానికి మానసిక ఉల్లాసానికి మెదడు చురుకుగా పనిచేయటానికి ఉపయోగపడుతూ ఉంటాయి మన పాఠశాలలో విద్యతోపాటుగా ఆటల పోటీలకు ప్రత్యేకమైన పిఈటిలతో శిక్షణనిస్తూ మండలంలో ఆటల పోటీ నందు ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొంది మండల స్థాయిలో ఛాంపియన్స్ గా నిలిచిన విద్యార్థులను మరియు ఈ పోటీలకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎస్ వి అకాడమీ గౌరవ సలహాదారు సామినేని గిరిధర్ ప్రిన్సిపాల్ తొండ సతీష్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సిరంజీల వితరణ



**కారేపల్లి, సెప్టెంబర్10, ప్రజా జ్యోతి :**సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యుడు బి.సురేష్ పిలుపుమేరకు మండల మెడికల్ షాఫ్ ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం 15 సిరంజీ బాక్సులను వితరణ చేశారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి రంగనాథ్, ఉపాధ్యక్షులు అనంతారపు వెంకటాచారి,గౌరవ సలహాదారులు సూర్యదేవర వెంకటేశ్వరరావు,సభ్యులు డాక్టర్ పోలగాని శ్రీనివాసరావు,వెంకట్ తోపాటు మండలంలోని మెడికల్ షాపుల యజమానుల సమక్షంలో మండల వైద్యాధికారి గుగులోత్ సురేష్ కు 15 బాక్సుల సిరంజీలను అందజేశారు.ఆరోగ్య కేంద్రంలో నిత్యం రోగులకు వాడేందుకు సిరంజీలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వైద్యాధికారి సూచన మేరకు ఈ సిరంజీల బాక్సులను అందజేయడం జరిగింది. అడగ్గానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి సిరంజిల బాక్స్ లను అందజేసిన కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులకు వైద్యాధికారి బి.సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఐఎన్ టి యుసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో 12 ఏరియాల్లో విజయం సాధించడమే లక్ష్యం

- **కొత్తగూడెం రీజియన్ ఐఎన్టియుసి విస్తృత సమావేశం జనక్ ప్రసాద్**



**సత్తుపల్లి సెప్టెంబర్10(ప్రజా జ్యోతి)** సింగరేణి ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం రీజియన్ పరిధిలోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఎల్లందు, సత్తుపల్లి ఏరియాల విస్తృత స్థాయి నాయకుల సమావేశం జరిగింది. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డా.బి. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజర య్యారు.సమావేశంలో ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి,కాంపల్లి సమ్మయ్య, జట్టి శంకరరావు ,మహిళా విభాగం అధ్యక్షురాలు శేషారత్నం , కొత్తగూడెం రీజియన్ ఐదు ఏరియాలకు చెందిన సెంట్రల్ కమిటీ నాయకులు, వైస్ ప్రెసిడెంట్లు, బ్రాంచ్ సెక్రటరీలు, పిట్ సెక్రటరీలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏరియాల్లోని గనులకు సంబంధించిన సమస్యలు, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, చట్టసభల్లో కార్మిక సమస్యలపై గళం వినిపించేందుకు కార్మిక నాయకుల ప్రాతినిధ్యం అవసరమనే అంశాలను నాయకులు డా. జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం డా. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు యూనియన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు కార్మికుల సంక్షేమం, యూనియన్ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డా.బి. జనక్ ప్రసాద్ పిలుపునిచ్చారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో 12 ఏరియాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు.గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయినా, ఆరు ఏరియాల్లోనూ విజయం సాధించి, ప్రాతినిధ్య సంఘంగా ఏర్పడి కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నది ఐఎన్టీయూసీ అని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల్లో స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో కొత్తగూడెం రీజియన్‌లోని అన్ని ఏరియాల్లో విజయం సాధించామని,రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో గెలిచిన వెంటనే కార్మికుల వయోపరిమితిని 35నుంచి 40ఏళ్లకు పెంచడం, కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం , కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం, నైని, తాడిచర్ల–2, మణుగూరు డీప్ సైడ్ మైన్ రావడం వంటి అంశాల్లో ఐఎన్టీయూసీ, ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు.ఈసారి సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాల్లోనూ గెలుపు సాధించేందుకు యూనియన్ బలోపేత కమిటీల పునర్నిర్మాణం అవసరమని తెలిపారు.సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వ సహకారం పొందడం, మెడికల్ బోర్డు ఏర్పాటు , సొంత ఇంటి కలను నెరవేర్చడం, మారుపేర్ల మార్పు, నూతన గనుల ప్రారంభం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డా.జనక్ ప్రసాద్ అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించుకుంటూ, యూనియన్‌ను మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వికాస్ కుమార్ , రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్ , డిప్యూటీ జనరల్ సెక్రటరీలు క్రాంతి కుమార్ , మెహబూబ్, సెక్రటరీ అభిషేక్, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు రజాక్, పీతాంబరం, కోటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు,కృషం రాజు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి నాగప్రకాశ్, మహిళా నాయకులు లలితశ్రీ, లలితలక్ష్మి, నాగ హేమ రెడ్డి, స్వప్న రెడ్డి, సింధు, సెంట్రల్ నాయకులు నాగేశ్వర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర, ఎర్రుపాలెం మండలాలకు గోదావరి జలాలు

- **మంత్రోచ్ఛారణల మధ్య గోదావరి జలాలకు ఘన స్వాగతం**

**మధిరప్రజా జ్యోతి** మధిర ఎర్రుపాలెం మండలాల రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నాగార్జునసాగర్ ఆయకట్టులోని రెండో జోన్‌కు సాగునీరు అందించేలా గౌరవ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సాగర్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను విడుదల చేశారు.మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా మధిర మండలానికి, నిదానపురం మేజర్ ద్వారా మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించే చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మంత్రోచ్చారణల మధ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరం శెట్టి కిషోర్ గోదావరి జలాలకు స్వాగతం పలికారు. కొబ్బరి కాయలు కొట్టి, పూలతో తల్లి గోదావరి జలాలను స్వాగతించారు.రైతుల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవకు ఇదే నిదర్శనం. వర్షాభావ పరిస్థితుల్లో రైతుల సాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి, వారి ప్రయోజనాల కోసం భట్టి విక్రమార్క చూపిన ప్రత్యేక శ్రద్ధ, నిరంతర కృషి ఫలితంగానే మధిర, ఎర్రుపాలెం మండలాలకు గోదావరి జలాలు చేరుతున్నాయి. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా అధికారులతో సమన్వయం చేసి గోదావరి జలాలను విడుదల చేయించిన భట్టి విక్రమార్క రైతు పక్షపాత వైఖరికి ఇది మరో నిదర్శనం.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వర రెడ్డి మధిర, ఎర్రుపాలెం మండలాల గ్రామ సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించి, గోదావరి జలాలను మధిర, ఎర్రుపాలెం మండలాలకు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు దరఖాస్తుల ఆహ్వానం

- **బిసి అభివృద్ధి అధికారిణి జ్యోతి**
- **అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బీసీ మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంపిణీ పథకం ప్రారంభించి, వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు ఖమ్మం జిల్లాకు చెందిన బీసీ వర్గానికి చెందిన మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు.నిరుద్యోగ మహిళలు, నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథ మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు /ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన వారికి, అలాగే కనీస ప్రాథమిక అక్షరాస్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులను tgobmms.cgg.gov.in పోర్టల్ ద్వారా సమర్పించాలని తెలిపారు.అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా సంబంధిత ధృవీకరణ పత్రాలతో గ్రామీణ ప్రాంతవాసులు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి, పట్టణ వాసులు మునిసిపల్ కమీషనర్ లకు దరఖాస్తులు సమర్పించాలని బిసి అభివృద్ధి అధికారి జ్యోతి ఆ ప్రకటనలో కోరారు.

# భూ రీ-సర్వేతో ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్

- రైతుల సమక్షంలో పారదర్శకంగా హద్దుల నిర్ధారణ
- రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- కలెక్టర్ దివాకర టీఎస్



**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా భూముల విస్తీర్ణంలో తేడాలు, రికార్డుల్లోని లోపాలు, హద్దుల వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ఎర్రుపాలెం మండలంలోని తాటిగూడెం రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు.పంట పొలాల్లో నడుచుకుంటూ వెళ్లిన కలెక్టర్ రైతుల సమక్షంలో అధికారులు నిర్వహిస్తున్న రీ-సర్వే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి సర్వే తీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక యంత్రాల సహాయంతో చేపడుతున్న భూ రీ-సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్‌తో కూడిన భూధార్ కార్డు అందుతుందని తెలిపారు. గతంలో కొంతమంది రైతులకు పట్టాదారు పాస్‌బుక్‌లు లేకపోవడం, ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో నమోదైన విస్తీర్ణానికి క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి తేడాలు ఉండడం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. కొందరి భూమి తక్కువగా, మరికొందరి భూమి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా ఇలాంటి లోపాలను గుర్తించి సరిచేస్తామని స్పష్టం చేశారు.రీ-సర్వేకు సంబంధించి రైతులకు 48 గంటల ముందుగానే నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. రైతుల సమక్షంలోనే భూములను కొలుస్తామని, రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపించడంతో పాటు పక్క భూముల రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. సర్వేకు నోటీసులు అందుకున్న రైతులు, వారి కుటుంబంలోని భూ హక్కుదారులు, పట్టాదారు పాస్‌బుక్‌లో పేర్లు ఉన్నవారు తప్పనిసరిగా హాజరై పూర్తి వివరాలు అందించి అధికారులకు సహకరించాలని కోరారు.సర్వే పూర్తయిన వెంటనే భూమి విస్తీర్ణ వివరాలను రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసిన తర్వాతే తుది వివరాలను నిర్ధారిస్తామని, అవసరమైతే రైతుల సమ్మతితో భూమి విస్తీర్ణానికి సంబంధించిన సంతకాలు కూడా తీసుకుంటామని చెప్పారు. మొత్తం రీ-సర్వే ప్రక్రియ భూ హక్కుదారుల సమక్షంలోనే పారదర్శకంగా జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని స్పష్టం చేశారు.రీ-సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, గ్రామ పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డులపై ప్రదర్శిస్తామని తెలిపారు. అభ్యంతరాలకు నిర్దిష్ట గడువు కల్పించి, వాటిని స్వీకరించి పరిష్కరించిన అనంతరం తుది భూ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయితే భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయం గా తగ్గి రైతులకు భూమిపై మరింత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.సునీతా ఎలిజబెత్, సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, ఆర్ ఐ రవికుమార్, సర్వేయర్ రాజశేఖర్, జీపీవో లు శ్రీనివాస రావు, నాగేశ్వరరావు,రవి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, క ర్నాటి సుధాకర్ రెడ్డి, గౌర్రాజు రాము లు, కూడెల్లి నాగేశ్వర రావు, రెవిన్యూ సి బ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ, యూనిఫాం పంపిణి చేసిన సర్పంచ్

- మౌలిక సౌకర్యాల కల్పనకు సర్పంచ్ హామీ



**కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలోని సింగరేణి ప్రాథమిక పాఠశాలవిద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన షూ, యూనిఫాం దుస్తులను సింగరేణి సర్పంచ్ మేదర వీరప్రతాప్ (టోనీ) గురువారం చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ పంచాయతీ పరిధిలోని పాఠశాలలో సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల చదువుల విషయంలో పేద కుటుంబాలకు ఎలాంటి అర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, షూలు అందించటమే కాక అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పాఠశాలల అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ఎండీ.జాకీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు నేతకు రెండు జిల్లాల బాధ్యతలు

- వరంగల్ హనుమకొండ జిల్లాల టీపీసీసీ ఇన్చార్జిగా కోటూరి మానవతారాయ్



**కల్లూరు, సెప్టెంబర్ 10 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ కోటూరి మానవతారాయ్ కు అరుదైన గౌరవం దక్కింది వరంగల్ హనుమకొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా నియమితులయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికార ప్రతినిధులను వివిధ జిల్లాలకు ఇన్చార్జిలుగా నియమించారు. ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ వరంగల్ హనుమకొండ జిల్లాల ఉమ్మడి టీసీసీ ఆధ్వర్యంలో ఈ నెల 11న మధ్యాహ్నం 12 గంటలకు తొలి మీడియా సమావేశం నిర్వహించునున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లో ఎండగడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తామని చెప్పారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు ఆయూబ్ తదితర నాయకుల సహకారంతో రెండు జిల్లాల్లో మీడియా సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తామని పేర్కొన్నారు. తనను రెండు జిల్లాల ఇన్చార్జిగా నియమించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ చామల కిరణకుమార్ రెడ్డికి మానవతారాయ్ కృతజ్ఞతలు తెలిపారు.

## పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు




**బోనకల్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... ఈ నెల 11న చిరునోముల లో తామ్రపత్ర గ్రహీత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావెళ్ల జానకిరామయ్య స్థూపం వద్ద తెలంగాణ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కుల రామారావు పూలమాలలు వేసి వారోత్సవాలను ఘనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారోత్సవాల సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భూస్వామ్య, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. పోరాట యోధుల త్యాగాలు, ఉద్యమ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాల్లో సిపిఐ గ్రామ శాఖల కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు ఆకెన పవన్, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జాతీయ తెలుగు రచయితల మహాసభల 2027 పోస్టర్ ఆవిష్కరణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మనభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ తెలుగు రచయితల మహాసభల పోస్టర్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ,తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణతో పాటు రచయితలను ప్రోత్సహించడం అభినందనీయమని, సాహిత్య కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించవచ్చని అన్నారు.యువతలో తెలుగు భాష పట్ల ఆసక్తిని పెంపొందించేలా ఇలాంటి సాహిత్య సభలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో రచయితలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా సాహిత్య చర్చలకు, భావ వ్యక్తీకరణకు మంచి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.మనభూమి ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్, కవి, రచయిత అశోక్ ఉబ్బేపల్లి మాట్లాడుతూ, తెలుగు భాషా సాహిత్యాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే సంకల్పంతో జాతీయ తెలుగు రచయితల మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రచయితలు, కవులు, సాహితీవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సాహిత్యంపై చర్చలు, కవితా కార్యక్రమాలు,రచయితల సన్మానాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.సమాజాన్ని చైతన్యపరిచే శక్తి సాహిత్యానికి ఉంది. రచయిత తన కలంతో సమాజంలోని సమస్యలను ప్రశ్నించడంతో పాటు, మంచి మార్పుకు మార్గం చూపాలి. తెలుగు భాషా సాహిత్యానికి సేవ చేస్తున్న ప్రతి రచయితకు వేదిక కల్పించడమే మనభూమి ట్రస్ట్ లక్ష్యం" అని అశోక్ ఉబ్బేపల్లి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మనభూమి ట్రస్ట్ గౌరవ సలహాదారు వారనాగేశ్వరరావు, ట్రస్ట్ కోశాధికారి చెరుకుపల్లి యశ్వంత్ పాల్గొన్నారు.ఆగస్టు 15 2026 న కూసుమంచి మండలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మనభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ రచయతల సభను వికాస వేదిక నుంచి దిగ్విజయంగా జరిగింది, అదేవిధంగా,2027జాతీయ తెలుగు రచయితల మహాసభలకు కవులు,రచయితలు,సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మనభూమి ట్రస్ట్ నిర్వాహకులు కోరారు.సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్స్ 9912372842,6300131268

## ముచ్చర్ల లో ట్యాంకర్ తో మంచినీటి సరఫరా



**కామేపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ నందు మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో తాగునీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు ముచ్చర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ స్పందించి తాగునీటి సమస్యపై స్పందించి శుక్రవారం ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరిగింది గ్రామంలోని పలు ప్రాంతాలకు మంచినీటి ట్యాంకర్ తో ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారు దీంతో ప్రజలకు ఉపశమనం కలిగింది తాగునీటి సమస్యను గుర్తించి వెంటనే స్పందించి మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని అందించిన సర్పంచ్ జాటో త్ లూసీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు మిషన్ భగీరథ నేటి సరఫరాను సక్రమంగా పునర్దరించి భవిష్యత్తులో తాగునీటి సమస్య తెలెత్తకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# సబ్సిడీ పథకాలు మత్స్యకారులు సద్వినియోగం చేసుకోండి

- పాలేరు యూనియన్ బ్యాంకు మేనేజర్ ఫణింద్ర కుమార్



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** మత్స్య పరిశోధన స్థానం పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు మరియు మత్స్య రైతులకు జరుగుతున్న బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు అను అంశంపై 3 రోజుల శిక్షణా కార్యక్రమంముగిసింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె. పాలేరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ కట ఫణింద్ర కుమార్ మాట్లాడుతూ మత్స్య రైతులు తప్పకుండా మత్స్య పరిశోధన స్థానం పాలేరు, మత్స్య శాస్త్రవేత్తలు బయోఫ్లాక్ టెక్నాలజీలో నేర్పిన మెలకువలను తప్పకుండా పాటించాలని కోరారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ రకాల పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మత్స్య రైతులు తరచుగా చేసే తమ తపోప్పులను సరిదిద్దుకుంటూ తమ జీవితాలలో ఈ మత్స్యరంగము సహాయముతో మరింత ముందుకు సాగాలని కోరారు.సీనియర్ సైంటిస్ట్, ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ చేపల పట్టుబడి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు మార్కెటింగ్ గురించి తెలంగాణ మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. మత్స్య రైతులకు నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్ సంక్షిప్తంగా వివరించారు.డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త అధిపతి మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూబయోఫ్లాక్ చేపల సాగు విధానంలో ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్ని మన తెలంగాణ మత్స్య రైతులు ఆచరణలో పెట్టి మంచి లాభాలని పొందాలని కోరారు. పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ బయోఫ్లాక్ విధానంలో చేపట్టవలసిన మేత యాజమాన్య పద్ధతుల గురించి తెలంగాణ మత్స్య రైతులకు మరియు మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. నాగరాజు యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడు తూ బయోప్లాక్ సిస్టంలో సాధారణంగా వచ్చే వ్యాధులను గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. చివరిగా ప్రశంస పత్రాలను తెలంగాణ మత్స్య రైతులకు మరియు మత్స్యకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు ఖమ్మం,భద్రాది కొత్తగూడెం, వరంగల్, సూర్యాపేట జిల్లా నుంచి సుమారు 25 మంది పాల్గొన్నారు.

## ఖమ్మం గడ్డపై జనసేన శంఖారావం

- పోస్టర్ ఆవిష్కరించిన జిల్లేళ్ళ మహేష్



**కల్లూరు, సెప్టెంబర్ 10: ప్రజా జ్యోతి** జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 13న ఖమ్మంలో నిర్వహించనున్న 'జనసేన తెలంగాణ శంఖారావం' సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ జిల్లా నాయకులు జిల్లేళ్ళ మహేష్ పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన పోస్టర్‌ను కల్లూరు పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లేళ్ళ మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో జనసేన పార్టీ ప్రజలకు అండగా నిలిచే శక్తిగా భవిష్యత్‌లో మరింత బలోపేతం అవుతుందని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో జనసేన రాష్ట్ర నాయకులు గడల శ్రీనివాసరావు నాయకత్వంలో పార్టీ బలోపేతమవుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేన భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసేలా ఈనెల 13న ఖమ్మంలో జరగనున్న 'తెలంగాణ శంఖారావం' సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఖమ్మం తరలివచ్చి సభను విజయవంతం చేయాలని జిల్లేళ్ళ మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాళ్లూరి నర్సింహారావు, బుర్రి లక్ష్మణ్ రావు, సాయి, ఫణి క్రిష్ణ, బొడ్డు గణేష్, ఇక్బాల్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ పార్టీల దళిత వ్యతిరేక చర్యలను అరికట్టాలి

- జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, దీపక్ చౌదరి
- అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ, పాలాభిషేకం
- జిల్లా కాంగ్రెస్ పిలుపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బీఆర్ఎస్, బీజేపీ పార్టీల దళిత వ్యతిరేక చర్యలను అరికట్టాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొన్న ప్రదేశాన్ని బీజేపీ, మనువాద నాయకులు శుద్ధి చేసిన దాష్టీకం మరువక ముందే, అసెంబ్లీ ప్రారంభం రోజున బీఆర్ఎస్ పార్టీ శాసనమండలి సభ్యుడు తాతా మధు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, అనంతరం ఎర్రవల్లిలో దళిత నాయకులు నిరసన తెలిపిన రోడ్లను బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దారుణమన్నారు.ఈ దళిత వ్యతిరేక చర్యలను నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి జెడ్పీ సెంటర్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.కావున జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నూతి సత్యనారాయణ గౌడ్,నాగండ్ల దీపక్ చౌదరి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం, విప్లవ కుమార్, తూములూరి లక్ష్మీ నరసింహారావు, మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్,దామా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజానికి అవసరం

- తెలంగాణ రజక సేవా సంఘం మండల అధ్యక్షులు తాళ్లూరి రామారావు



**వేంసూరు, సెప్టెంబర్10 ప్రజాజ్యోతి** నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో గల అడసర్లపాడు గ్రామంలో తెలంగాణ రజక సేవా సంఘం అడసర్లపాడుగ్రామ శాఖ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రజక సేవా సంఘం మండల అధ్యక్షులు తాళ్లూరి రామారావు మాట్లాడుతూ.. సమాజానికి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఎంతో అవసరమని అన్నారు. అణిచివేతలు, అసమానతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన మహనీయురాలు ఐలమ్మ అని కొనియాడారు. ఆమె చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఐలమ్మ గారి పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖకు చెందిన పగిడిపల్లి రాము, తాళ్లూరి నాగేశ్వరరావు, రాయల శివ, తాళ్లూరి గణేష్, వెదుళ్ల వెంకటేశ్వరరావు, తాళ్లూరి చెన్నకేశవ, తాళ్లూరి గోపి, బండి నాగేశ్వరరావు, బండి కిరణ్, వెదుళ్ల శేఖర్, బండి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.మహిళా విభాగం నుంచి తాళ్లూరి లక్ష్మీ, వెదుళ్ల రమణ, గౌరీ తదితరులు పాల్గొని ఐలమ్మకి నివాళులర్పించారు.

## గణేష్ ఉత్సవాల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి ఎంపీడీవో



**కల్లూరు, సెప్టెంబర్ 10 : ప్రజా జ్యోతి** గణేష్ నవరాత్రి ఉత్సవాలు వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతత వాతావరణ ఎలాంటి అవాంఛనీయ సంఘటన తగులు లేకుండా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎంపీడీవో డి. చంద్రశేఖర్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వినాయక విగ్రహాల ఏర్పాటు పరిసరాల పారిశుధ్య విద్యుత్ కనెక్షన్లు నిమజ్జనా ఏర్పాట్లు వెలుగుల ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. వినాయక మండపల ఏర్పాటుకు డీజేలకు నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయడం విద్యుత్ కలెక్షన్ల విషయంలో భద్రత చర్యలు పాటించడం మండపాల పరిసరాల్లో పారిశుధ్యం పనులు చేపట్టడం నిమజ్జనం జరిగే చెరువులో వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మున్సిపాలిటీ పరిధిలో వెలుగుల ఏర్పాట్లు వైద్య సదుపాయాలు తదితర చర్యలను సంబంధిత అధికారులు సమన్వయంతో చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మున్సిపల్ మేనేజర్ విద్యుత్ ఏ ఈ ఇరిగేషన్ ఏఈ ఎస్ఐ ఏపిఎం వైద్యశాఖ గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పై వ్యాఖ్యలు.. బేషరతుగా క్షమాపణ చెప్పాలి!

- మండల నాయకులు కొవ్వూరి సందీప్ రెడ్డి

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 10:** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలు తిరుమలాయపాలెం మండల బీఆర్ ఎస్ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించాయి.మండలం లోని హస్నాబాద్ గ్రామం లో. మండల నాయకుడు కొవ్వూరి సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో సందీప్ రెడ్డి ఎమ్మెల్యే . విర్ల శంకర్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు.రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమే అయినప్పటికీ.. ప్రజాజీవితంలో ఉన్న ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ఎమ్మెల్యే తన స్థాయికి తగిన భాషను ఉపయోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ పోషించిన పాత్రతో పాటు, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు. అలాంటి నాయకుడిపై అవమానకరంగా మాట్లాడటం సరైన రాజకీయ సంస్కృతి కాదని అ న్నారు. అ లాగేహైద రాబాద్ లో 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్ర హం ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.



అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని పేర్కొన్నారు.వీర్లపల్లి శంకర్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని కేసీఆర్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సందీప్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేసేటప్పుడు హుందాతనం, సంయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని పక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.మండల బీఆర్ఎస్. నాయకులు కోవూరి సత్తిరెడ్డి,గ్రామ కార్యదర్శి పల్లి వినోద్,వార్డు సభ్యులు మోటపోతుల శ్రీనివాస్,మాగి వెంకన్న ,పల్లి గోపి, మోటపోతుల చిన్న శ్రీను, సీనియర్ నాయకులు పల్లి నాగేశ్వర రావు, యువ నాయకులు పసలాది రవి, పల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ పథకం ద్వారా రైతులకు పొలంబడి క్షేత్ర ప్రదర్శన నిర్వహణ అవగాహన సదస్సు

- కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పావని





**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో ఆత్మ పథకం ద్వారా పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం వైరా నుండి శాస్త్రవేత్తలు డాక్టర్ పావని  డాక్టర్ ఫణి పాల్గొని రైతులకు వరి పత్తిలో సమగ్ర సస్య రక్షణ విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి  పత్తి పంటల్లో తెగుళ్ల, పురుగుల నివారణకు రైతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులను పాటించాలని సూచించారు. పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, పురుగుల ఉధృతి ఆర్థిక నష్ట పరిమితి స్థాయికి చేరినప్పుడు మాత్రమే తగిన పురుగు మందులను సిఫార్సు చేసిన మోతాదులో వినియోగించాలని ,వరిలో కాండం తొలిచే పురుగు, ఆకుముడత, దోమపోటు, అగ్గితెగులు వంటి సమస్యలను, పత్తిలో పచ్చదోమ, తెల్లదోమ, తామర పురుగు, గులాబీ రంగు పురుగు వంటి పురుగులనుపర్యవేక్షించాల నిసూచించారు. అ వ స ర మైన చోట జీవ నియంత్రణ పద లింగాకర్షణ బుట్టలు, పసుపు లేదా నీలం రంగు జిగురు అట్టలు ఉపయోగించడం వంటి పద్ధతులను అవలంబించాలనీ, అధిక మోతాదులో పురుగుమందుల వినియోగాన్ని నివారించి, ఒకే రకం మందును పదేపదే ఉపయోగించకుండా మందుల మార్పిడిని పాటించాలని రైతులకు సూచించారు. పంటల ఆరోగ్యాన్ని కాపాడుతూ, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, నాణ్యమైన దిగుబడులు సాధించడమే సమగ్ర సస్య రక్షణ ప్రధాన లక్ష్యమని రైతులకు తెలియజేశారు.అనంతరం వరి మరియు ప్రత్తి పంటలను సందర్శించి ,సమగ్ర సస్యరక్షణ పై ప్రదర్శన క్షేత్రం నిర్వహించి జిగురు అట్టాలు, వేప నూనె మరియు కొన్ని రకాల పురుగు మందులను రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి, సర్పంచ్ కల్కిని సరిత ఆత్మ కమిటీ సభ్యులు పిట్టల రామకృష్ణ , వ్యవసాయ విస్తరణ అధికారి జానీ బాబా ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అస్సాం వరద బాధితుల సహాయార్థం రూ.12,010 విరాళం

**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** జామీయత్ ఎ ఉలామా ఎ హింద్ పిలుపు మేరకు అస్సాం వరద బాధితుల సహాయార్థం కూసుమంచి జామా మస్జీద్ – అండ్ మస్జీద్ ఏ నూర్ కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. హాఫిజ్ అబ్దుల్ వాజిద్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో డోనర్స్ నుంచి మొత్తం రూ.12,010 విరాళంగా సేకరించారు. సేకరించిన విరాళం మొత్తాన్ని జామీయత్ ఎ ఉలామా ఎ హింద్ జిల్లా కమిటీ అధ్యక్షులు మౌలానా మహమ్మద్ సాయిద్ సాహెబ్‌కు అందజేశారు. అస్సాం రాష్ట్రంలో వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు తమ వంతు సహాయం అందించినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. వరద బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు దాతలు ముందు కు రావాలని వారు కోరారు. మానవతా దృక్పథంతో విరాళాలు అందించిన దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# దళితులు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేయటం దుర్మార్గమైన చర్య

- టిఆర్ఎస్ పార్టీ దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి
- డి.ఎచ్.పి.ఎస్ ఖమ్మం జిల్లా కౌన్సిల్ డిమాండ్
- డి.ఎచ్.పీ.ఎస్ జిల్లా సహాయం కార్యదర్శి జిల్లా లింగయ్య



**పాలేరు ఆర్.సి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 13 సంవత్సరాలు కావస్తున్న ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇంకా దళితులు అణిచివేతకు గురి అవుతున్నారని బుధవారం జరిగిన టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఇళ్ళ ముందు జరిగిన ఉదాంతం చూస్తే అర్థమవుతుంది టిఆర్ఎస్ నాయకుల ఇళ్ళ ముందు దళితులు నడిచారని ఆ వీధులను శుభ్రం చేస్తూ పసుపు నీళ్లు జల్లి శుద్ధి చేయటం తెలంగాణ రాష్ట్రంలోనే చూస్తున్నాం అది టిఆర్ఎస్ నాయకులు ఇంటి ముందు దళితుల ఓట్లతో గెలిచి రెండు దపాలు ముఖ్యమంత్రి మంత్రులై ఎమ్మెల్సీ లై ఎమ్మెల్యేల పదవులు వెలగబెట్టినప్పుడు లేని అంటరానితనం నిన్న దళితులు వీధిలో నడిస్తే అంటిందా వారి ఓటుకులేని అంటరానితనం వారి పాదాలకు ఉందా అంటే ఈ సమాజం ఎటు పోతుంది టిఆర్ఎస్ పార్టీ దళితుల పట్ల ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందో గత ప్రభుత్వంలోనే అర్థమవుతుంది నేడు ప్రజలు పూర్తిగా ఆలోచించే పరిస్థితి ఏర్పడ్డది . ఒకవైపు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని భరద్వాలు బలికి దళితులను దగ్గర పెట్టుకొని ఓట్లు వేయించుకొని గెలిసి మాయమాటలు చెప్పి ఇలా చేయటం సరైన పద్ధతి కాదు దళితులు నడిచిన ప్రదేశం అప ప విత్రం ఎట్లా అయింది దళితుడు రాసిన రాజ్యాంగం తోనే వారూ పదవుల్లో కొచ్చి ముఖ్యమంత్రి వెలగబెట్టిన ఈ ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఇట్టి విషయాన్ని ఖండించాలి.కదా ఎప్పటికైనా కళ్ళు తెరిచి లోకాన్ని చూసి అర్థం చేసుకోవాలి ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఖమ్మం జిల్లా డీఎస్పీఎస్ కౌన్సిల్ ఖండిస్తుంది కుల దురాహంకార భావజాలానికి వ్యతిరేకంగా సామాజిక చైతన్యం ఉద్యమం కూడా అవసరమని దళితులు నడిచిన నేలను శుద్ధి చేయాల్సిన అవసరం లేదని మారాల్సింది నేల కాదని కుల వివక్షతో కలుషితమైన మనస్తత్వాలను దళితుల ఆత్మగౌరవం సమానత్వం రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం డీఎస్పీఎస్ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని ఆయన అన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- భక్తి భావంతో పాటు భద్రతా నిబంధనలు పాటించాలి
- మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పక పాటించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- బిరోల్ . పిండిప్రోల్ గ్రామంలో  అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ.కూచిపూడి జగదీష్

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 10:** గణేష్ ఉత్సవాల సందడి మొదలుకానున్న నేపథ్యంలో మండలంలో పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, యువత, భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తిరుమలాయపాలెం ఎస్ఐ కూచిపూడి జగదీష్ బిరోల్. పిండిప్రోల్ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ జగదీష్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు భక్తి,సోదరభావంతో నిర్వహించుకోవాలని సూచించారు. గణేష్‌మండపాల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, నిమజ్జన కార్యక్రమాలు, ఊరేగింపుల సమయంలో భద్రతా చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల సూచనలు పాటించాలని, ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డీజేలు, మైక్‌ల వినియోగం, విద్యుత్ వైర్లు తదితర అంశాల్లో నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు.గణేష్ ఉత్సవాలు ప్రజలందరూ సంతోషంగా జరుపుకునేలా సహకరించాలని, ఎలాంటి వివాదాలకు అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించాలని ఎస్ఐ కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గ్రామంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎదురయ్యే సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గణేష్ ఉత్సవాల నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# విషాదంలో ఉన్న సాత్విక్ కుటుంబానికి గురుకుల పేరెంట్స్ అండ

- కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించిన ప్రతినిధులు
- కుటుంబానికి50 కిలోల బియ్యం అందజేత
- చిన్న వయసులో విద్యార్థి మృతి బాధాకరమని ఆవేదన



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 10:** చిన్న వయసులోనే సాత్విక్‌ను కోల్పోయిన కుటుంబానికి గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ అండగా నిలిచింది. రఘునాథపాలెం మండలంలోని గురుకుల పాఠశాలలో గుండెపోటుతో విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న అసోసియేషన్ ప్రతినిధులు కాకరవాయి గ్రామంలోని సాత్విక్ కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ సురభి మధు, జిల్లా జాయింట్ సెక్రెటరీ దండ లింగయ్య ఆధ్వర్యంలో ప్రతినిధులు కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, సాత్విక్ మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.కుటుంబానికి తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ తరఫున 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ప్రతినిధులు తెలిపారు.విద్యార్థి మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో ఉందని, ఇలాంటి సమయంలో వారికి మనోధైర్యం కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.గురుకుల విద్యార్థులు, వారి కుటుంబాలకు ఏదైనా ఆపద వచ్చినప్పుడు పేరెంట్స్ అసోసియేషన్ అండగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుంటి సురేష్, ఉపాధ్యక్షులు బానోత్ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి వేల్పుల రాముల్లు, జాయింట్ సెక్రెటరీ గంధసిరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అండెం శైలజ, కొత్తపల్లి వెంకన్న, సలిగంటి మల్లయ్య, సలిగంటి మల్సూర్, సలిగంటి సతీష్, సలిగంటి చిన్న మల్లయ్య, సలిగంటి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజానికి అవసరం

**ఎర్రుపాలెం** మండలం తెలంగాణ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్నిగురువారం ఘనంగా నిర్వహించారు.  ఐలమ్మ చిత్ర పటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రజక సేవా సంఘం మండల అధ్యక్షులు మల్లారపు బాలాజీ మా ట్లాడుతూ.. సమాజానికి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఎంతో అవసరమని అన్నారు. అణిచివేతలు, అసమానతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన మహనీయురాలు ఐలమ్మ ని కొనియాడారు. ఆమె చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఐలమ్మ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తలుపుల విజయబాబు జిల్లా గౌరవాధ్యక్షులు తుపాకుల నాగేశ్వరావు ఎర్రుపాలెం మండల జిల్లా సహాయ సలహాదారు దూదిగం పకేరయ్య ఉపాధ్యక్షులు మల్లారపు గోపాలరావు మరియు రజక సంఘం నాయకులు వేల్పుల గోపాలరావు మల్లారపు చిన్న వీర వెంకయ్య తదితరులు పాల్గొని ఐలమ్మ కి నివాళులర్పించారు.